క్లుప్తంగా

నూతన కమిటీల ఎన్నిక


కొండల్

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వంగూరి కొండల్, ఉపాధ్యక్షుడిగా కందుకూరి కిషన్, ప్రధానకార్యదర్శిగా వంగూరి సురేశ్, సహాయకార్యదర్శిగా కందుకూరి లింగస్వామి ఎన్నికయ్యారు. మండల అధ్యక్షుడు పాంకుంట్ల బస్వయ్య, సీనియర్ నాయకుడు వంగూరి స్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కందుకూరి గణేశ్, శ్రీను, అనిల్, నర్సింహ, బాలరాజు, పరమేశ్, మహేశ్, నరేశ్, రాకేశ్, బన్నీ, గణేశ్ పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే కమిటీ..

రామన్నపేట : టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మండల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండీ గౌస్, ఉపాధ్యక్షుడిగా కుకుడాల మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జినుకల శ్రీనివాస్, కోశాధికారిగా మీర్జా అర్షద్‌బేగ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గౌస్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

పీఆర్‌టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా సత్తయ్య


మోటె సత్తయ్య

చౌటుప్పల్ : పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు మోటె సత్తయ్య నియమితులయ్యారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, సంఘం జిల్లా అధ్యక్షుడు జాలిగామ రాంమోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకటయ్యలు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

అంబేద్కర్ సంఘం మున్సిపల్ అధ్యక్షుడిగా స్వామిగౌడ్

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఆదివారం అంబేద్కర్ సంఘం కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మున్సిపల్ కమిటీ అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన పేరేపల్లి స్వామిగౌడ్‌ను నియమిస్తూ డివిజన్ కమిటీ అధ్యక్షుడు ఊదరి వెంకటేష్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయ రాంచంద్రం, ఊదరి నర్సింహ, దొనకొండ కృష్ణ, గ్యార సుధాకర్, బద్రి గాలయ్య, బోయ లింగస్వామి, చింతల సుదర్శన్, కాటేపల్లి శేఖర్, శ్రీనివాస్, నర్సింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

భువనగిరి టౌన్ : ఆటో, క్యాబ్, ట్రాన్స్‌పోర్టు డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 31న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి సంబంధించి కరపత్రాన్ని ఆదివారం ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ.ఇమ్రాన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సామల శోభన్ బాబు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గనబోయిన వెంకటేష్, సామల భాస్కర్, నాయకులు తారాల ఉపేందర్, ఎడ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గొల్ల కురుమల సంక్షేమానికి నిధులు కేటాయించాలి

గుండాల : గొల్ల కురుమల సంక్షేమానికి నిధులు కేటాయించాలని గొర్రెల, మేకల పెంపకందారుల జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. ఆదివార స్థానిక విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గొల్లకురుమల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గొర్రెలు, మేకల పెంపకందారులను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే గొల్ల, కుర్మలకు రెండవ విడత గొర్రెల పంపిణీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చి ఆరు నెలలు గడిచిన ఇప్పటికి గొర్రెలు పంపిణీ చేయలేదన్నారు. ఆయన వెంట పి.సత్యనారాయణ, ఎం.డి.ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణగిరిలో వైద్య శిబిరం

భువనగిరి : పట్టణ శివారులోని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆర్‌కే ఆస్పత్రి, చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నార్కెట్‌పల్లి కామినేని ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఆర్డీఓ అమరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గోపికృష్ణ, చావా ఫౌండేషన్ చైర్మన్, డాక్టర్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి ఉత్సవాలు

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని కొత్త చెరువు వద్ద స్థానిక రైతులు పెద్దమ్మ దేవత ఉత్సవాలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు తది తరులు పాల్గొన్నారు.

అదుపు తప్పిన కారు

సంస్థాన్ నారాయణపురం: అదుపు తప్పి ఓ కారు చెట్టును ఢీకొన్న సంఘటన ఆదివారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. హైదారాబాద్ నుంచి మండలంలోని జనగాం గ్రామానికి వెళ్తున్న కొత్తపల్లి ప్రసాద్ కారు మండల కేంద్రంలో అదుపు తప్పి పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టింది. కారులో ఏయిర్ బ్యాగ్‌లు ఓపెన్ కావడంతో ప్రసాద్‌కు ఎటువంటి గాయాలు కాలేదు.

కంపుకొడుతున్న సాధువెల్లి

- గ్రామంలో నిండిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ
- మ్యాన్‌హోల్స్ నుంచి బయటకు వస్తున్న మురుగు నీరు
- దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు


మ్యాన్‌హోల్ నుంచి లీకవుతున్న మురుగునీరు


వీధుల్లో పారుతున్న మురుగు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని సాధువెల్లి గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నుంచి మురుగు నీరంతా గ్రామ శివారులో బయటకు వెళ్లే మార్గం లేదు. దీంతో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిండి వీధుల్లో ఉన్న మ్యాన్‌హోల్స్ ద్వారా మురుగు నీరు బయటకు వస్తోంది. దీంతో మురుగునీరంతా వీధుల్లోనే పారుతోంది. వీధుల్లో రోజుల తరబడి మురుగు నీరు నిల్వ ఉండి దుర్వాసన వస్తుడడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అసలే గ్రామంలో అంతర్గతరోడ్లు గుంతలమయంగా మారి అధ్వానంగా ఉండడంతో అవస్థలు పడుతున్న ప్రజలకు రోడ్లపై మురుగునీరు ప్రవహించడం, మురుగు నీరు గుంతల్లో నిల్వ ఉండడంతో దుర్వాసన వచ్చి ప్రజలు నరకం చూస్తున్నారు. దోమల బెడద పెరిగి పగలు, రాత్రి తేడా లేకుండా దోమలు దాడి చేస్తుండడంతో మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధుల బారిన పడతామేమోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మురుగునీరు బయటకు వెళ్లే మార్గం లేక..

సాధువెల్లి గ్రామంలోని అండర్ డ్రెయినేజీలో పారుతున్న మురుగు నీరు గ్రామ శివారులో బయటకు వెళ్లడం లేదు. గతంలో ఓ రైతు వ్యవసాయ భూమిలో ఈ మురుగు నీరు వెళ్లేవి. సదరు రైతు తమ పొలంలోకి డ్రెయినేజీ నీరు రాకుండా అడ్డుకట్ట వేసుకోవడంతో గ్రామంలోని మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి..మ్యాన్‌హోల్స్ నుంచి బయటకు వచ్చి కాలనీలు నిండుతున్నాయి. దీంతో మురుగు నీరు మ్యాన్‌హోల్ పైనుంచి బయటకు రాకుండా ఉండడానికి పలువురు మ్యాన్‌హోల్స్‌లో మట్టిని నింపి మురుగు నీరు బయటకు రాకుండా చేస్తున్నారు. డ్రెయినేజీ మురుగు నీరును బయటకు పంపించే మార్గం చూడడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు. పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా అధికారులు మురుగు నీరు నిల్వ ఉండకుండా బయటకు వెళ్లే మార్గం దిశగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



గ్రామంలోని ఏర్పాటు చేసిన అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిండింది. దీంతో వీధుల్లో ఉన్న మ్యాన్‌హోల్స్ ద్వారా మురుగు నీరు బయటకు వస్తుంది. వీధుల్లో పారుతున్న మురుగు నీరు మా ఇంట్లోకి ఉండడానికి ఇంటి చుట్టూ మట్టి పోసుకున్నాం. వీధుల్లో మురుగు నీరు పారుతుండడంతో ఇబ్బందులు పడుతన్నాం. సమస్యను పరిష్కరించాలని అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు.

– సుగుణమ్మ, సాధువెల్లి

జ్వరాలు వస్తున్నాయి



గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేదు. మా కాలనీలో ఉన్న మ్యాన్‌హోల్ నుంచి మురుగు నీరు బయటకు వస్తుంది. దీంతో దోమలు విపరీతంగా పెరిగిపోయాయి.. రాత్రి సమయంలో ఇంట్లో ఉండడానికి కూడా వీలు లేని పరిస్థితి ఉంది. అసలే వర్షాకాలం కావడంతో జ్వరాలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నాం.

– చిర్ర ఉషారెడ్డి, సాధువెల్లి

ఎవరూ పట్టించుకోవడం లేదు



గ్రామంలో ఉన్న డ్రెయినేజీ నీరు బయటకు వెళ్లడం లేదు. ఈ విషయాన్ని పమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. మురుగు నీరంతా కాలనీలో చేరడంతో దుర్వాసన వస్తోంది. ప్రతిరోజు మురుగునీటితోనే సహజీవనం చేయాల్సి వస్తోంది. మురుగునీరును బయటకు పంపేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

– కుందనపల్లి సిద్ధులు, సాధువెల్లి

బీఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

- ఎమ్మెల్యే వేముల వీరేశం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విమర్శించారు. ఆదివారం రామన్నపేట లో జరిగిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం ఉదయ్‌స్కీంలో చేరి ఒప్పందాలపై సంతకాలు చేయడం తెలంగాణ రైతులకు శాపంగా మారిందన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు తమ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారన్నారు. ధ్వంసమైన వ్యవస్థలను గాడీలో పెట్టడానికి సీఎం, మంత్రులు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కష్టాల్లో వెన్నంటి ఉన్న ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటాననీ రాజకీయాలకు అతీతంగా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ జిల్లా నాయకుడు గంగుల వెంకటరాజిరెడ్డి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే సమక్షంలో కేక్ కట్ చేశారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు గంగుల క్రిష్టారెడ్డి, పూస బాలకిషన్, పున్న జగన్మోహన్, జినుకల ప్రభాకర్, పున్న రమేష్, బత్తుల క్రిష్ణగౌడ్, నంద్యాల భిక్షంరెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, ఎండీ రెహాన్, గోదాసు శిరీషాపృదీ్వరాజ్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, మదూరి జ్యోతీ, గాదె శోభారాణి, నల్ల వెంకట్‌రెడ్డి,జెల్ల వెంకటేశం,రామిని రమేష్, కూనూరు సాయికుమార్, బొక్క పురుషోత్తంరెడ్డి, తాళ్లపల్లి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తుమ్మల నర్సయ్య ఆశయసాధనకు కృషిచేయాలి


తుమ్మల నర్సయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : మాజీ ఎంపీపీ తుమ్మల నర్సయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఆరూర్, నరసాయగూడెం గ్రామాల్లో మాజీ ఎంపీపీ తుమ్మల నర్సయ్యసేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తుమ్మల నర్సయ్య కాంస్య విగ్రహాలను ఆవిష్కరించారు.

వాటర్‌ప్లాంట్లు ప్రారంభం..

మండలంలోని పహిల్వాన్ పురం, గోలీగూడెం, పులిగిల్ల, ఎం తుర్కపెల్లి, గోపరాజుపేళ్ల, గురునాడీపల్లి, గొల్లపెల్లి (సుద్దబావిగూడెం) గ్రామాల్లో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్, చిట్టెడి జనార్దన్ రెడ్డి, తు మ్మల పద్మావతి, అంబర్‌పేట శ్రీనివాస్ యాదవ్, పాశం సతి రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, ఎస్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, చిట్టెడి వెంకట్ రాంరెడ్డి, కుంభం విద్యాసాగర్ రెడ్డి, వెంకట పాపి రెడ్డి, రేపాక ప్రదీప్ రెడ్డి, గుజ్జుల లక్ష్మరెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గరిసె రవి, తుమ్మల వెంకట్ రెడ్డి, బెలిద నాగేశ్వర్, పలుసం సతీష్ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


చౌటుప్పల్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని ధర్మోజిగూడెం గ్రామంలో ఆదివారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1993–94 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేస్తుకుని సందడి చేశారు. కార్యక్రమంలో పాండురంగవిఠల్, పంతంగి రంగారావు, అంజయ్య, ప్రసాద్‌రావు, ధనుంజయ్య, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలి


విద్యార్థులతో మాట్లాడుతున్న కేవీపీఎస్ నాయకులు

భువనగిరి: వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మౌలిక వసతులను కల్పించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అన్నంపట్ల కృష్ణ అన్నారు. పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆదివారం కేవీపీఎస్ నాయకులు సందర్శించారు. వసతి గృహంలో నెలకొన్న సమస్యల పై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహంలో మరుగుదొడ్లు లేకపోవడంతో పాటు గదుల తలుపులు ధ్వంసం కావడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులకు ఇచ్చే కాస్మోటిక్ చార్జీల బిల్లులను వెంటనే ఇవ్వాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో చిలుక మహేష్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్


వలిగొండ : సమావేశంలో మాట్లాడుతున్న పాశం భాస్కర్


బొమ్మలరామారం : సమావేశంలో మాట్లాడుతున్న కాదూరి అచ్చయ్య

యాదగిరిగుట్ట రూరల్: కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. మండలంలోని చిన్నకందుకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన మండల శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ మన్‌కీబాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యం, నాయకులు అజ్మీరా కిషన్ నాయక్, వేముల నరేష్, సుబ్బూరు వీరస్వామి, గవ్వల శ్రీశైలం, లక్ష్మీనారాయణ, సంతోష్ కుమార్, భరత్, నర్సింహులు, మహేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలి

వలిగొండ : బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం బీజేపీ మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలకేంద్రంతో పాటు మండలంలోని ప్రతి కార్యకర్త ఓ సైనికునిలా పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరిన పలువురికి ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పడమటి జగన్మోహన్ రెడ్డి, సీఎస్ రెడ్డి, ఏలే చంద్రశేఖర్, కొప్పులయాది రెడ్డి, వేముల నరేష్, రాచకొండ కృష్ణ, బోళ్ల శ్రీనివాస్, కందుల తానేష, మందుల లక్ష్మీ,బుంగమట్లమహేష్, రేగురి అమరేందర్, దంతూరి సత్తయ్య, సీలోజుశ్రీరాములు, బచ్చు శ్రీనివాస్, ఆనంద్ ,పుల్ల య్య, నాగెల్లిసుధాకర్, అశోక్ రెడ్డి, రామ నర్సు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి

మోటకొండూర్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలను బరిలో నిలిపి గెలిపించుకుని పార్టీ సత్తా చాటాలని పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు తండ కృష్ణగౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్, గాజుల బాలరాజు, బైరపాక స్వామి, అనంతుల పాండురంగారెడ్డి, ఆలేటి నాగరాజు, దాసం నాగరాజు, నర్సింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

బొమ్మలరామారం : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కాదూరి అచ్చయ్య అన్నారు.మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మండల స్థాయి పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. పార్టీలో కష్టపడిన వారికే పదవులు ద క్కుతాయన్నారు. ప్రతి కార్యకర్తల సైనికుడిలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మో ర్చా అధ్యక్షుడు ఫక్కీరు రాజేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు చిమ్ముల రవీందర్ రెడ్డి, కుర్మిండ్ల ఈశ్వర్ గౌడ్,భీమరి రాజు,చీర గణేష్, గుండ్ల గోపాల్ గౌడ్,జగ్గర్ల ఆనంద్ గౌడ్, ఆంజనేయులు, తూంకుంట గణేష్, పాముల పర్తి నరేష్‌చారి, బాల్ రాజ్ గౌడ్, వినోద్ కుమార్, విక్రాంత్ రెడ్డి,లడ్డు నాయక్, పరమేష్ నాయక్, నరేష్ నాయక్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలి


మాట్లాడుతున్న భూపాల్

రామన్నపేట : నూతన లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం రామన్నపేటలో జరిగిన సీఐటీయూ జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో నూతన లేబర్‌కోడ్–కార్మికులపై ప్రభావం అనే అంశంపై ఆయన మాట్లాడారు. నూతన చట్టాలతో శ్రమదోపిడికీ పాల్పడుతున్న యాజమాన్యాలపై నిరసన తెలిపే హక్కును కార్మికులు కోల్పోతారన్నారు. నూతన లేబర్‌కోడ్‌లన రద్దుకోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మూడ శోభన్, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, దోనూరి నర్సిరెడ్డి, ఎండీ పాష, గొరిగె సోములు, తుర్కపల్లి సురేందర్, మాయ క్రిష్ణ, బోడ భాగ్య, సుబ్బూరి సత్యనారాయణ, పొట్ట యాదమ్మ, గడ్డం ఈశ్వర్, బందెల భిక్షం, రాధారపు మల్లేశం, బొడ్డుపల్లి వెంకటేశం, నకిరేకంటి రాము, వంగాల మారయ్య, మంచాల మధు తదితరులు పాల్గొన్నారు.

సబ్ కోర్టును ప్రారంభించాలి

రామన్నపేట : రామన్నపేటకు మంజూరైన సీనియర్ సివిల్‌జడ్జీ కోర్టు (సబ్‌కోర్టు)ను వెంటనే ప్రారంభించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు మండలాలకు కేంద్రంగా ఉన్నటువంటి రామన్నపేటలో ప్రస్తుతం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జీ కోర్టు, అదనపు జూనియర్ సివిల్‌జడ్జీ కోర్టులు ప్రజలకు సేవలు అందిస్తున్నాయన్నారు. రామన్నపేటకు మంజూరైన కోర్టును చౌటుప్పల్‌కు తరలించడానికి కొంతమంది నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారనన్నారు. ఈ సమావేశంలో జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, కూరెళ్ల నర్సింహాచారి, గాదె నరేందర్, బల్గూరి అంజయ్య, మీర్ ఖాజాఅలీ, కందుల హన్మంత్, బావండ్లపల్లి బాలరాజు, కల్లూరి నగేష్, విజయ్‌భాస్కర్, వేముల సైదులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

‘మన్ కీ బాత్’ వీక్షణ

భూదాన్‌పోచంపల్లి : ప్రధాని మోదీ ప్రసంగించే మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామంలో బీజేపీ నాయకులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు దాసరి మల్లేశం, బీజేపీ మండల అధ్యక్షుడు గుండ్ల రాజుయాదవ్, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, కోశాధికారి సీత లక్ష్మయ్య, బూత్ అధ్యక్షుడు ఎం. రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశం, దొంతలమోని భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : పరిసరాలను ప్రతిఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని కౌన్సిలర్ దేవరాయ కుమార్ అన్నారు. మున్సిపాలిటీలోని 12వ వార్డులో ఆదివారం 10 గంటలకు 10 నిమిషాలు కార్యక్రమంలో భాగంగా వార్డులో పర్యటించి ఇళ్లలో టబ్బులు, డ్రమ్ములు, పాత టైర్లు, గోళాలలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. వీధులలో చెత్తాచెదారం తొలగించి డ్రైనేజీల వద్ద బ్లీచింగ్ చల్లారు. ఈ కార్యక్రమంలో ఖయ్యూమ్, వార్డు ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఆర్పీలు, మున్సిపల్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యంతో దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం చెల్లించాలి

చౌటుప్పల్ : పరిశ్రమ నుంచి వెలుబడిన కాలుష్యంతో దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని మందోళ్లగూడెం గ్రామ శివారులో ఓ పరిశ్రమ నుంచి వెలువడి కాలుష్యంతో దెబ్బతిన్న గ్రామానికి చెందిన రైతు బోరెం నర్సిరెడ్డి పత్తి పంట పొలాన్ని ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంపెనీలో ఉన్న భారీ ట్యాంకులలో నిల్వ ఉన్న కెమికల్ బయటకు వచ్చి మంటలు అంటుకున్నాయన్నారు. ఇప్పటికే రెండు ఎకరాలు పూర్తిగా ఎండిపోయిందన్నారు. మిగతా పంటపై కూడా ప్రభావం చూపుతుందన్నారు. తక్షణమే పీసీబీ అధికారులు సందర్శించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

భక్తిశ్రద్ధలతో బోనాల మహోత్సవం


భువనగిరి రూరల్ : అనంతారంలో బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు


భూదాన్‌పోచంపల్లి : బోనం ఎత్తుకుని వస్తున్న శివసత్తు


బొమ్మలరామారం : బోనాల వేడుకల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్, నాయకులు

భువనగిరి రూరల్ : మండలంలోని అనంతారం గ్రామంలో ఆదివారం మారమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున్న అమ్మవారికి బోనాలతో నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సామల వెంకటేష్, మాజి సర్పంచ్ చిన్నం మల్లికార్జున్, నాయకులు పక్కీరు కొండల్ రెడ్డి, విటల్ వెంకటేశ్, వంగేటి బాల్‌రెడ్డి, వంగేటి ప్రభాకర్‌రెడ్డి, మొగుళ్ల అంజిరెడ్డి, విటల్ శ్రీకాంత్, సామల చందు, పల్లెపాటి జహంగీర్, పల్లెపాటి నర్సింహ, పల్లెపాటి హరిబాబు, మంద నర్సింహ, ఎర్ర శ్రీరాములు, ఎర్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లిలో..

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని ఇందిరానగర్‌కాలనీలోని శ్రీ రేణుకాఎల్లమ్మదేవి, పోచమ్మదేవి, ఎర్ర పోచమ్మదేవి బోనాల ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను ఎత్తుకొని డప్పువాయిద్యాలతో ప్రదర్శనగా వచ్చి అమ్మవార్లకు బోనాన్ని నైవైద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆరుట్ల శంకర్‌స్వామి బోనాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ చెరుకు నర్సింహ, పోచమ్మదేవి దేవాలయ చైర్మన్ గుర్రు భిక్షపతి, వైస్ చైర్మన్ కొమ్ము లక్ష్మణ్, పెద్దల ముత్యాలు, కరగల్ల రాజు, గుర్రు దానయ్య, నల్ల బాలయ్య పోతగల్ల నర్సింహ, నల్ల లక్ష్మన్, కుక్క స్వామి, పెద్దల శ్రీను, కుక్క కుమార్, కుక్క కృష్ణ, ఎడ్ల లింగస్వామి, ఎర్ర కిష్టయ్య, మూటపురం కుమార్, నరేశ్, రాము, లక్ష్మమ్మ, కుక్క పార్వతమ్మ, పెద్దల నర్సింహ, కుక్క మారయ్య, యాదయ్య, బాలరాజు, కరగల్ల కుమార్, నల్ల నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

చీకటిమామిడి గ్రామంలో..

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా గ్రామ దేవతలకు బోనాలను తీసుకెళ్లి నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు, మాజీ ఎంపీటీసీ మచ్చ శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గౌడుగు శోభ చంద్రమౌళి, బల్‌రామ్ గౌడ్, మల్లా గౌడ్,శ్రీదేవి చంద్రమౌళి గౌడ్,రాగుల బల్‌రాం, తిర్మణి నాగరాజు గౌడ్,గుల్లని మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షను విజయవంతం చేయాలి

భువనగిరి టౌన్ : ఎస్సీవర్గీకరణ కోసం ఆగస్టు 6న నిర్వహించనున్న దీక్షను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు చిలుకమర్రి గణేష్ కోరారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి దీక్షకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ చింతల శంకర్ సుక్క సుదర్శన్, సిరిపంగ సుగుణ మాదిగ, రాంపాక రాములు మాదిగ, పరుశురాములు మాదిగ, కొండమడుగు వీర నరసయ్య మాది, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

వలిగొండ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక తొర్రూర్ చౌరస్తాలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగిశెట్టి క్రిష్టోఫర్, మారగోని శ్రీనివాస్, శీలం స్వామి, బాకారం లావణ్య, జోగు అంజయ్య, మల్లం వెంకటేశం, గందమల్ల మల్లమ్మ, అయిటిపాముల పుష్ప, సిరిపంగి గణేష్, ఈతాప మల్లేశం, శ్రీను, స్వామి పాల్గొన్నారు.

మంచి నీటి క్యాన్ల పంపిణీ

వలిగొండ : మండలంలోని ఎం.తుర్కపెల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ పలుసం సతీష్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసి మంచినీటి క్యాన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మంచి నీటి క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నూతి రమేష్, పాశం సత్తిరెడ్డి, గరిసె రవి, మాసంపెల్లి శెట్టయ్య, బట్టు ఎల్లయ్య, నోముల నరేందర్, ఎలిమినేటి సత్యనారాయణ, మర్రి సత్యనారాయణ, బట్టు నరేష్ కుమార్, ఎలిమినేటి మత్స్యగిరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

చౌటుప్పల్ : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు ఉప్పు కృష్ణ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్న జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరుద్యోగులను మోసం చేసిందన్నారు.